
హనుమకొండలో నల్లజెండాలతో ర్యాలీగా వస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య


నర్సంపేట : మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆగ్రహజ్వాల

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుపై భగ్గుమన్న బీఆర్ఎస్


వరంగల్ చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్, బీఆర్ఎస్ శ్రేణులు

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మిన్నంటిన ఆందోళనలు
- మోదీ డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు
- నల్లజెండాలతో నిరసన తెలిపిన నాయకులు, శ్రేణులు
- ఎక్కడికక్కడ రాస్తారోకోలు, మోదీ దిష్టిబొమ్మ దహనాలు
- బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే అరెస్ట్ అని ధ్వజం
- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్
- ఆయాచోట్ల పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, దాస్యం వినయ్‌భాస్కర్

అధిష్ఠానం పిలుపు మేరకు ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళనలు నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ధర్నా, రాస్తారోకోలు చేయగా అన్ని చోట్లా మోదీ వ్యతిరేక నినాదాలు, దిష్టిబొమ్మల దహనాలతో హోరెత్తించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో తలపెట్టిన ధర్నాలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. హనుమకొండలోని కాళోజీ జంక్షన్ వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మహబూబాబాద్‌లోని నెహ్రూసెంటర్‌లో తలపెట్టిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, వరంగల్ జిల్లాకేంద్రంలోని వరంగల్‌చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

– నమస్తే నెట్‌వర్క్, మార్చి 16


వర్ధన్నపేటలో ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


మహబూబాబాద్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బీఆర్ఎస్ శ్రేణులు


రాస్తారోకోతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిలిచిన వాహనాలు


కవిత అరెస్టుకు నిరసనగా భూపాలపల్లిలో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


'నమస్తే' ఆటో షోలో టెస్ట్ రైడ్ చేస్తున్న యువతి


యువతికి టీవీఎస్ స్కూటీని అందజేస్తున్న ఆటోషో నిర్వాహకులు, కంపెనీ ప్రతినిధులు


సందర్శకులు, షో నిర్వాహకులతో సందడిగా స్టాళ్లు

# ఆటో షో.. అదరహో..

## వాహనాల ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన

- 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో నిర్వహణ
- ప్రారంభించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్
- ఆకట్టుకున్న టాప్ కంపెనీల లేటెస్ట్ కార్లు, బైక్‌లు
- హయగ్రీవాచారి మైదానంలో సందర్శకుల సందడి
- నేడూ కొనసాగనున్న కార్యక్రమం

హనుమకొండ చౌరస్తా, మార్చి 16 : ఒకే వేదికపై ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల ఉత్పత్తుల ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో నిర్వహిస్తున్న 'ఆటో షో' తొలిరోజు శనివారం 'అదరహో' అనేలా సాగింది. లేటెస్ట్ కార్లు, బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఔత్సాహికులు స్టాళ్లను సందర్శించి తమకు నచ్చిన కారు, బైక్ మోడళ్ల వివరాలను కంపెనీల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కొందరు అక్కడికక్కడే బుక్ చేసుకున్నారు. కార్యక్రమాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, హనుమకొండ జడ్పీ అధ్యక్షుడు మారపల్లి సుధీర్‌కుమార్ ప్రారంభించారు. 'నమస్తే తెలంగాణ' మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఎన్.సురేందర్‌రావు, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ పందిళ్ల అశోక్‌కుమార్, వీ శ్రీచరణ్, ఏజీఎం ఎం.రాజిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి కనపర్తి రమేశ్, బ్యూరో ఇన్‌చార్జి పిన్నింటి గోపాల్, మార్కెటింగ్ మేనేజర్ అప్పని సూరయ్య, సర్క్యులేషన్ మేనేజర్ ఎడెల్లి సురేశ్‌రెడ్డి, టీజీవో కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రావు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు పులి రజినీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు. నేడు కూడా ఆటో షో కొనసాగనుండగా కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

### 'నమస్తే' బంపర్ డ్రా..

స్టాళ్ల సందర్శనకు వచ్చిన వారిని ప్రోత్సహించేందుకు 'నమస్తే తెలంగాణ' బంపర్ డ్రా ఏర్పాటు చేసింది. డ్రాలో విజేతలుగా నిలిచిన వారికి తొలిరోజు బహుమతులు అందించింది.

### వాహనప్రియుల కల సాకారం



మధ్యతరగతి ప్రజలతో పాటు ఉన్నత వర్గాలకు చెందిన వాహన ప్రియులకు అన్నిరకాల వాహనాలను ఒకేవేదికపైకి తెచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ప్రజల సౌకర్యం కోసమే 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో ఆటోషోలు నిర్వహిస్తున్నాం. గతంలో ఇలాంటి షోలు ఢిల్లీ, హైదరాబాద్ వంటి మహా నగరాలకే పరిమితం. ఇప్పుడు మన నగరాల్లో కూడా ఏర్పాటు చేస్తున్నాం. అన్ని జిల్లాల్లో ఆటోషో నిర్వహించి వాహన ప్రియుల కలను సాకారం చేస్తున్నాం. అన్ని జిల్లాల్లో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఇకముందు కూడా మరిన్నిషోలు నిర్వహిస్తాం.

– ఎన్.సురేందర్‌రావు, 'నమస్తే తెలంగాణ' మార్కెటింగ్ జనరల్ మేనేజర్


కస్టమర్‌కు స్విఫ్ట్ కారును డెలివరీ ఇస్తున్న కంపెనీ ప్రతినిధులు



### వాహన ప్రేమికులకు మంచి వేదిక

బెంజ్, ఎంజీ వంటి ప్రముఖ కంపెనీలు ఇక్కడికి రావడం శుభపరిణామం. వాహన ప్రేమికుల కోసం 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో హనుమకొండలో ఆటో షో నిర్వహించడం అభినందనీయం. ప్రస్తుత బిజీ లైఫ్‌లో ప్రతి ఒక్కరికీ వాహనం అవసరం. షోరూంలు తిరగాల్సిన అవసరం లేకుండా ఇక్కడికే వచ్చి కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. షోరూంలు ఏర్పాటు చేయని కంపెనీలు ప్రజలకు తమ ఉత్పత్తుల వివరాలను తెలిపేందుకు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది.

– బండా ప్రకాశ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్


గాయకుడు గూడూరు బాలాజీని సన్మానిస్తున్న షో నిర్వాహకులు


కస్టమర్‌కు యమహా వాహనం అందిస్తున్న షో నిర్వాహకులు